NAME OF THE NEWSPAPER: ANDHRA PRABHA

DATE: 08-12-2020



# మత్స్య సంపదతో ఆరోగ్యం, ఐశ్వర్యం


















## ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

(ప్రభన్యూస్-విశాఖపట్నం) చేపలు మానవాళికి పౌష్ఠికమైన, శక్తివంతమైన ఆహారంగా ఉపయోగ పడతాయని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. భారతదేశంలో వున్న అపారమైన మత్స్యసంపదను సక్రమంగా వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన రామకృష్ణా బీచ్ లో గల సముద్ర మత్స్య పరిశోధన సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రజ్ఞులు, పరిశోధకులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.